


దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ భగాయత్‌లో మొక్కలు నాటి ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ సంతోష్‌కుమార్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితో పుడమి ఆకుపచ్చ సంతకంలా మారిందన్నారు. – ఉప్పల్, జూన్ 19



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నుంచి అవార్డు తీసుకుంటున్న పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి



పీర్జాదిగూడలో విద్యార్థులు..



మొక్క నాటుతున్న మంత్రి మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, కలెక్టర్ అమోయ్‌కుమార్

# హరితహారంతోనే పచ్చదనం..

## మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్, పీర్జాదిగూడలో హరితోత్సవం

### పాల్గొని మొక్కలు నాటిన మంత్రి మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

మేడ్చల్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతోనే హరితహారం విజయవంతమైందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్, పీర్జాదిగూడలో నిర్వహించిన హరితోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారంపై ప్రత్యేక దృష్టి సారించి భావితరాలకు ఆహ్లాదకర వాతావరణం అందించాలనే ఉద్దేశంతో హరితహారం చేపట్టి విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతోనే పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా పచ్చగా మారాయన్నారు. సీఎం కేసీఆర్ ఏ పథకం ప్రవేశపెట్టినా అది విజయవంతం అవుతుందనడంలో సంశయం లేదని.. హరితహారమే ఇందుకు మంచి ఉదాహరణ అన్నారు.

#### మేడ్చల్– మల్కాజిగిరి నం.1

హరితహారంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా నంబర్ వన్ స్థానంలో ఉందని.. జిల్లాకు కేటాయించిన మొక్కలను వందశాతం నాటడంలో అధికారులు సఫలీకృతులయ్యారని అన్నారు. హరితహారం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణను ఆకుపచ్చగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ప్రజలు, అధికారుల భాగస్వామ్యంతోనే జిల్లాలో హరితహారం విజయవంతమైందన్నారు. హరితహారంలో మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా ప్రథమ స్థానంలో ఉండటం సంతోషంగా ఉందని కలెక్టర్ అమోయ్‌కుమార్ అన్నారు. జిల్లావ్యాప్తంగా నాటిన మొక్కల సంరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం హరితోత్సవంలో భాగంగా కలెక్టరేట్‌లో మంత్రి మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, కలెక్టర్ అమోయ్‌కుమార్, పీర్జాదిగూడ జరా యువు పార్కులో మంత్రి మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గాదయాకర్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగ్యస్త, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, జడ్పీటీసీలు అనిత, శైలజ, అటవీ శాఖ అధికారి జానకీరామ్, ఆర్డీవో రవి పాల్గొన్నారు.



మినిస్టర్ క్వార్టర్స్‌లో మొక్క నాటుతున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ



## గ్రీన్ హైదరాబాద్..

హరితోత్సవంలో భాగంగా బంజారాహిల్స్ రోడ్ నం.12 ఎమ్మెల్యే కాలనీలోని జీహెచ్‌ఎంసీ పార్కులో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మొక్క నాటారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో కోట్లాది మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించుకోవడంతో గ్రీన్ హైదరాబాద్‌గా మారిందని ఆమె అన్నారు.

– బంజారాహిల్స్, జూన్ 19

# పర్యావరణ పరిరక్షణే భవిష్యత్ తరాలకు మనమిచ్చే బహుమతి

- సీఎం కేసీఆర్ పట్టుదలతోనే పెరిగిన పచ్చదనం
- నెహ్రూనగర్ పార్కులో హరితహారం
- మొక్కలు నాటిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడ్‌పల్లి, జూన్ 19: ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం మోండా డివిజన్ వెస్ట్‌మారేడ్‌పల్లి నెహ్రూనగర్ పార్కులో హరితహారం కార్యక్రమం నిర్వహించగా మంత్రి పాల్గొని మొక్కలను నాటారు. పార్కులో వాకర్ల కోసం నిర్మించిన షెడ్డును ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. సీఎం కేసీఆర్ కృషి, పట్టుదలతో రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందన్నారు. ముఖ్యంగా హరితహారం ద్వారా కొట్లాది మొక్కలు నాటి పరిరక్షిస్తున్నామని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు, పట్టణాల్లో అర్బన్ ఫారెస్ట్‌ల ఏర్పాటుతో 7.7 శాతం పచ్చదనం పెరగడం.. అంతేకాక అడవుల పెంపకంలో తెలంగాణ రాష్ట్రం మొదటి వరుసలో ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఈ ఒక్క రోజే నగరంలో 60 పార్కులు ప్రారంభం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్‌లు గజ్జెల నాగేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ సుదర్శన్, కార్పొరేటర్ కొంతం దీపిక, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, లాస్యనందిత, పార్కు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు హన్మంతరావు, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రావు, మాజీ అధ్యక్షుడు కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నెహ్రూ నగర్‌లోని పార్కులో నిర్మించిన షెడ్డును ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



హరితోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం శాసన మండలి, అసెంబ్లీ పరిసరాల్లో మొక్క నాటి నీరు పోస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## రావి ఆకుపై యోగాసనాలు..

సిటీబ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సనత్‌నగర్‌కు పరిధి జెక్‌కాలనీకి చెందిన సంగిటి వాణిరెడ్డి రావి ఆకుపై యోగాసనాలను చిత్రీకరించారు. యోగా టీచర్‌గా పని చేస్తున్న ఆమె గీసిన ఈ చిత్రాలు అబ్బురపరుస్తున్నాయి.

